# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.11.12.2017.**

## <u>కేబుల్ వైర్‌లను దొంగిలించిన పాత నేరస్థుడు అరెస్ట్</u>

### *సుమారు 50 వేల విలువైన కేబుల్ వైర్‌లు స్వాధీనం*

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ నేరాలను అరికట్టి నిందితులను పట్టుకునేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై సిసిఎస్ పోలీసు బృందాలు నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ది.11.12.2017న టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి నందు చనుమోలు వెంకట్రావు బ్రిడ్జి సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో నిందితుడు ఇళ్ళ ముందు ఉంచిన కేబుల్ వైర్‌లను మరియు స్థంబాలపై ఉన్న కేబుల్ వైర్లను దొంగిలించిన పాత నేరస్థుడిగా వెల్లడి కావడంతో ఇతన్ని అరెస్ట్ చేసి, అతని వద్ద గోనె సంచుల్లో ఉన్న సుమారు రూ.50 వేల విలువైన కేబుల్ వైర్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

గుంటూరు నాగరాజు కాలనీకి చెందిన ధారావత్ నాగరాజు (35) పాత నేరస్థుడు. గతంలో నిర్మానుష్య ప్రాంతాల్లో ఉపయోగంలో లేని ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి అందులో ఉండే రాగి మరియు ఇత్తడి లోహాలను చోరీ చేసిన కేసులో అరెస్టై జైలుకు వెళ్ళడం జరిగింది. జైలు నుండి బయటకు వచ్చిన తరువాత తిరిగి తన పాత నేర ప్రవృత్తిని ప్రారంభించాడు.

ఈ క్రమంలో <u>**2017 సం॥లో విజయవాడ టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జక్కంపూడి, కొత్తూరు తాడేపల్లి వెళ్ళే మార్గంలో స్థంబాలకు ఉన్న కేబుల్ వైర్లను అలాగే భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి రామరాజ్య నగర్ నందు ఒక ఇంటి ముందు పెట్టిన కేబుల్ వైర్లను**</u> దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.11.12.17న టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న నిందితుడిని సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేసి, <u>**అతని వద్ద నుండి సుమారు రూ.50 వేల విలువైన కేబుల్ వైర్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.**</u>

--xx--